తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
11 సెప్టెంబర్ 2025



## మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం నిలబడాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

**చేవెళ్ల, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించినందుకు చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ...చేవెళ్ల మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అనేక దఫాలుగా స్థానిక పురపాలక సంఘం కార్యాలయం ముందు ఆందోళన, పోరాటాలు నిర్వహించడం జరిగింది. ప్రస్తుత కమిషనర్ వెంకటేశం వచ్చిన అతి తక్కువ కాలంలోనే మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలపడం జగిందన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల హక్కుల కోసం కమిషనర్ నిలబడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ చేవెళ్ల అధ్యక్ష కార్యదర్శులు గంగారం నరేష్, సిహెచ్ నరేష్ ఉపాధ్యక్షులు దస్తగిరి, జనార్ధన్, వెంకటయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతి, దేశ అభివృద్ధిలో గురువు పాత్ర మరువలేనిది


9

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

# ఆ విద్యుత్తు కాంట్రాక్టర్ రూటే సపరేటు

## అధికారుల ఆదేశాలు అంటే లెక్కే లేదు

### ప్రజా అవసరాలు... జవాబు దారితనం అంటే అసలు గిట్టదు



శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఆయన ప్రైవేట్ కాంట్రాక్టర్. విద్యుత్ విభాగంలో ఆయన కాంట్రాక్టర్ గా కొనసాగుతుంటాడు. అయితే సర్కిల్ పరిధిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామిగా ఉంటూ హితోధికంగా నాలుగు రాళ్లు వెనకేసుకోవడం ఆయన నిర్వహించే బాధ్యత లక్ష్యం. అయితే ఈ కాంట్రాక్టర్ మాత్రం తన రూటే సపరేట్ అంటూ రూల్స్ గీల్స్ జాన్తా నై అన్న ధోరణిలో పనిచేయడం ఈయన నైజం. శేరిలింగంపల్లి జోన్ పరిధి శేరిలింగంపల్లి సర్కిల్, చందానగర్ సర్కిల్ తోపాటు కూకట్పల్లి జోన్ పరిధి మూసాపేట్ సర్కిల్ పరిధిలో సైతం సదరు కాంట్రాక్టర్ విద్యుత్ దీపాల సంబంధ వ్యవహారాలను చూస్తుంటాడు.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :

➤ మెయిన్‌లో..









తాండూరులో భారీ బియ్యం కుంభకోణం బయటపడింది! ప్రభుత్వం సరఫరా చేసిన 17,408 క్వింటాళ్ల వడ్లను రైస్ మిల్లులో ఆడించి, బియ్యాన్ని గోడౌన్లకు సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్లో అమ్మి రూ.6.38 కోట్లు సొమ్ము చేసుకున్న ఇద్దరు నిందితులను యాలాల పోలీసులు అరెస్టు చేశారు.

# ప్రభుత్వ ఖజానాకు భారీ టోకరా

## 6.38 కోట్ల భారీ కుంభకోణం

- రైస్ మిల్‌లోని బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలింపు
- ఇద్దరు నిందితుల అరెస్ట్.. రిమాండ్
- తాండూర్ డీఎస్పి బాలకృష్ణారెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** ప్రభుత్వం సరఫరా చేసిన వడ్లను రైస్ మిల్లులో ఆడించిన తర్వాత బియ్యాన్ని తిరిగి ప్రభుత్వా గోడౌన్లకు ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్లో అమ్మి సొమ్ము చేసుకున్న ఇద్దరు నిందితులను యాలాల పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు6.38 కోట్ల పైబడి కుంభకోణాన్ని యాలాల పోలీసులు ఛేదించారు .ఈ మేరకు తాండూర్ డీఎస్పి బాలకృష్ణారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. రవి గౌడ్ తాండూర్ నివాసి ఇచ్చిన గత నెలలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు తీగ లాగితే డొంకంతా కదిలినట్లు అయింది. ఫిర్యాదుదారు రవి గౌడ్

➤ 9లో..

### రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్‌ల

## ప్రధాన కార్యదర్శిగా నర్సింలు యాదవ్

**శామీర్ పేట్ ( జనంసాక్షి) :** రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరం అధ్యక్షుడిగా నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు నూతనంగా ఎన్నికైన ఫోరం సభ్యు లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ను కలిశారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్, చైర్మన్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా బొమ్మలపల్లి నరసింహ యాదవ్ ఎన్నికైనందున



తోటకూర వజ్రేష్ యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. పలువురు నాయకులు నరసింహ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రములోని మార్కెట్ కమిటీల చైర్మన్లు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబీని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### రాజేంద్రనగర్ డిసిపి సి. శ్రీనివాస్



9

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం



**కేశంపేట, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన రొయ్యల శ్రీరాములు అనారోగ్యంతో బాధపడుతూ షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి శ్రీరాములను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కొనాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అయిలాపురం హరీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వీర వనిత ఐలమ్మ వర్ధంతి



**కేశంపేట, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో ఐలమ్మ చిటపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తహసిల్దార్ ఆజాంఅలీ, ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎస్సై రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి తదితరులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె పోరాట ప్రతిమను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం , దోపిడీ వ్యవస్థ నుండి విముక్తి కోసం పెత్తందారులతో, దొరలతో పోరాడిన దీరవనిత ఐలమ్మ అని అన్నారు. మహిళలకు స్పూర్తిగా నిలిచిన ఐలమ్మ త్యాగాలు నేటికీ ప్రజల హృదయాలలో నినాదిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిష్టయ్య, రజక సంఘం మండల అధ్యక్షులు వెంకటాపురం రాములు, అనసూయమ్మ, శ్రీనివాస్, మురళీమోహన్, సోమరాజు రాజు, బాలరాజ్ , వెంకటయ్య, జంగయ్య, శ్రీను, రాజు, నరసింహ, శ్రీనివాసులు, శంకర్, శేఖర్, కృష్ణయ్య, సాయిలు, సత్యం, రోశయ్య, నర్సింలు, వెంకటేష్, కృష్ణయ్య, కేశ వులు, సాయిలు, రమేష్, పోశయ్య, లాలయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

**షాబాద్, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** నాటి తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత, చాకలి ఐలమ్మ అని షాబాద్ మండల రజక సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రయ్య కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలోని కూడలి వద్ద రజక సంఘం నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూమికోసం, భుక్తి కోసం, పెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు జడల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మలి రవీందర్, మండల బిజెపి ఉపాధ్యక్షులు శేఖర్, ముకురం ఖాన్, రాము, కమ్మరి శ్రీనివాస్, ధర్పల్లి రవీందర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# రామాంతపూర్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపిఆర్



**ఉప్పల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 129వ వర్ధంతిని పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించన పరమేశ్వర్ రెడ్డి. ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని, తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు,తెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్పూర్తిదాయకం అని వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగి రెడ్డీ ,తోఫిక్ ,సుధాకర్ రెడ్డి ,రఫిక్, వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,జలీల్ పాష,గరిక సుధాకర్,కంది శ్రవణ్ రెడ్డి,భాస్కర్ గంగపుత్ర,సంధ్య రాణిగారు,దానయ్య, కృష్ణ, జీత్తు,మొగిలిలింగం, సత్యనారాయణ, అరుణ్ సాయి, విజయ్ కుమార్, శీను, భీమేష్, బిక్షపతి గడ్డం లక్ష్మారెడ్డి,ఉపేందర్ రెడ్డి,రాజి రెడ్డి, పూస సత్తాన్న,విజయ్, ముత్యాల బాబు, కె స్వామి, జి స్వామి,సందీప్, భాస్కర్,షకీల్, సుధాకర్,సతీష్ గౌడ్, శగ శ్రీధర్, పెంటయ్య రాజ మల్లు, చెంచులు, వెంకటేశ్వరరావు, మల్లేష్,సచిన్, బుల్లెట్ అశోక్, గాయత్రి,శ్రీలతపాల్గొన్నారు.

# వీర వనిత ఐలమ్మ స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్లపై పోరాడుదాం

- ధైర్యానికి ఆత్మగౌరవానికి నిదర్శనం చాకలి ఐలమ్మ
- ఒక్క ఐలమ్మ స్ఫూర్తి వందలాది మహిళల శక్తి
- జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్




**తాండూరు సెప్టెంబర్ 10(జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాటంలో జమీందారుల అనుచరులకు ఎదురోడి రైతంగం మహిళలకు ధైర్యాన్ని నూరిపోసిన దీరవనిత అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తాండూరు పట్టణంలో వారి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆత్మవిశ్వాసం ఈనాటి బీసీ సమాజానికి దారి చూపుతోందని ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే బీసీలకు రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, ఆనాడు పేద చాకలి కుటుంబంలో జన్మించిన ఐలమ్మ జమీందారుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా తిరగబడి తెలంగాణ రైతాంగ పోరాటానికి మార్గదర్శకురాలిగా నిలిచారని, ఆమె ధైరసాసాలు అనేకమందికి ప్రేరణగా మారి సమానత్వం సామాజిక న్యాయం కోసం ఉద్యమానికి దిశ చుపాయని చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని నేడు బీసీ సమాజం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్లను అమలుకై పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా చాకలి ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్ బీసీ సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్ బిసి సంఘం యువ నాయకులు రాము ముదిరాజ్ మంతటి రాజు నాయీ అనిల్ కుమార్ చాకలి బిచప్ప ప్రభాకర్ గౌడ్ శ్రీనివాస్ విగ్నేష్ హరికృష్ణ మల్లేష్ వివేక్ దాస్ పాల్గొని చాకలి ఇల్లమ్మ విగ్రహనికి నివాళులు అర్పించారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ

- రజక సంఘం నాయకుడు సోమరాజు అశోక్

**కేశంపేట్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని రజక సంఘం నాయకులు సోమరాజు అశోక్ అన్నారు. మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె పోరాట స్ఫూర్తిని స్మరిం చుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... రజాకార్లు, జమీందారులు చేస్తున్న ఆరాచకాలపై పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పోరాట ప్రతిమ నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీజారం అంజయ్య, నాయకులు కర్రెడ్ల ప్రభాకర్ రెడ్డి, సాజిత్, అంజయ్య గౌడ్, తట్టేపల్లి అంజయ్య, సోమరాజు రాజు, సోమరాజు రమేష్, శివారెడ్డి, లక్ష్మయ్య, మహేష్, మచ్చేందర్, భాస్కర్, రాఘవేందర్, జంగయ్య, వెంకటయ్య, రవి, పోస్ట్ ఆఫీస్ అధికారిని నందిని పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్



**కేశంపేట్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ భరోసా కల్పించారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోస్కె నర్సింహులు, బీఆర్ఎస్ కార్యకర్త నాగిళ్ల బాలరాజ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలలో గాయాల పాలయ్యారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ బాధిత కార్యకర్తలను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు పార్టీ తరపున అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజ్ గౌడ్, నాయకులు వెంకట్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, నవీన్ కుమార్, జమాల్ ఖాన్, మల్లేష్ యాదవ్, రామ్ రెడ్డి, కృష్ణ, భాస్కర్, రామస్వామి, కిషోర్, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం గొప్పది

- సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీ

**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాటంలో అజరామరమైన పాత్ర పోషించిన వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎరుపుల నర్సింహ పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ రైతు, కూలీలను ఏకం చేసి రజాకారుల, భూస్వాముల, జాగిర్దారుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన అగ్నికణం ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరాలకు దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐలమ్మ స్ఫూర్తితో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే, తెలంగాణ రైతాంగ సాయుధ పోరా



టాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతపరమైన దిశగా వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయని, నిజానికి వారు పోరాటంలో ఎక్కడా కనిపించలేదని జాన్ వెస్లీ విమర్శించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుండె శివ, ముత్యాలు, శ్రీశైలం, అలాటి ఆటం, బిక్షపతి, ఉషయ్య పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ ఎల్.ఎల్.బి విద్యార్థి ఔదార్యం

- లింగన్ పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు వితరణ

**బొంరాస్ పేట,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** మండల పరిధిలోని లింగన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతను అందించేందుకు బురాన్ పూర్ గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ఎల్ఎల్బీ విద్యార్థి నర్సింలు గౌడ్ ముందుకు రావడం అభినందనీయమని ఎంఈఓ హరిలాల్ అన్నారు. బుధవారం పాఠశాలలో ఓయూ విద్యార్థి అందజేసిన 50 ప్లేట్లు, గ్లాసులను ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. చౌదర్పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ముందు ముందు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్,తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పిఆర్టియు మండల అధ్యక్ష,




కార్యదర్శులు అనిల్ కుమార్,శశిధర్,టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్,ఏర్పుమళ్ళ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి,లింగంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి ఉపాధ్యాయులు అమూల్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ కార్యక్రమంతో వయోజన విద్యకు మంచి రోజులు

- ఏర్పుమళ్ళ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి

**బొంరాస్ పేట,సెప్టెంబర్ 10(జనంసాక్షీ):** చాలా సంవత్సరాల తర్వాత ప్రభుత్వ వయోజన విద్య వైపు దృష్టి పెట్టడం మంచి విషయమని ఎర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.వెంకట్ రెడ్డి అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. 15 సంవత్సరాల పైబడిన వారికి వారికి అనుకూల సమయంలో చదువు నేర్చుకునే అవకాశం ఈ ఉల్లాస్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని వారు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ఎర్పుమల్ల గ్రామంలో వయోజనులకు విద్యా నేర్పించడానికి స్వచ్ఛందంగా 15 మంది ముందుకు వచ్చారన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా సెలెబెస్ రుపొందించి వారికి పుస్తకాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రాయడం, చదవడం, అంకెల గుర్తింపు తదితర ప్రాథమిక భావనలను నేర్పనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని నిరక్షరాస్యులు, చదువుకో




వాలని ఆసక్తి ఉన్నవారు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కవిత,ఏఏపీసీ చైర్మన్ వసంత, వీఓఏ శ్రీనివాస్ చారి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల తుది ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- బొంరాస్ పేట 32,121 మంది ఓటర్లు,దుద్యాల 21,078 మంది ఓటర్లు
- వెల్లడించిన ఎంపీడీవోలు వెంకన్ గౌడ్,మహేష్ కుమార్



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల తుది ఓటరు జాబితాను బుధవారం బొంరాస్ పేట,దుద్యాల మండలాల ఎంపీడీవోలు వెంకన్న గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ విడుదల చేశారు. బొంరాస్ పేట మండలంలో ఒక జడ్పిటిసి స్థానం,11 ఎంపీటీసీ స్థానాలు ,మొత్తం 60 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 32,121 మంది ఓటర్లు ఉండగా 15,896 మంది పురుషులు,16,225 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. దుద్యాల మండలంలో ఒక జడ్పిటిసి స్థానంతో పాటు 8 ఎంపీటీసీ స్థానాలు,42 పోలింగ్ కేంద్రాలు కేటాయించారు. మండల వ్యాప్తంగా మొత్తం 21,078 మంది ఓటర్లు ఉండగా 10,248 మంది పురుషులు,10,830 మహిళా ఓటర్లు ఉన్నారు. ఆయా మండలాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీఓలు రవి నాయక్,ఇన్చార్జి సత్యనారాయణ,సూపరింటెండెంట్ శ్రీనివాసులు,సీనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పంజాబ్ కింగ్స్, గ్లోబల్ సిక్ చారిటీతో కెట్టో వరద సహాయ కార్యక్రమం

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** పంజాబ్ కింగ్స్, గ్లోబల్ సిక్ చారిటీతో కలిసి కెట్టో ఆర్గనైజష న్ ద్వారా నిధుల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిం చినట్లు కెట్టో సీఈఓ, సహ వ్యవస్థాపకుడు వరుణ్ శేఠ్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంజాబ్ వరదల వల్ల తీవ్రంగా ప్రభావితమైన కుటుంబాలను ఆదుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఇటీవల పంజాబ్‌లో వచ్చిన వరదలు స్థానిక కుటుంబాలపై వినాశనకరమైన ప్రభావాన్ని చూపాయన్నారు. ప్రజలు ఆహారం, నివాసం, ఔష ధాల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని, కెట్టోతో కలిసి నిర్వహిస్తున్న ఈ నిధుల సేకరణ ద్వారా పంజాబ్ కింగ్స్, గ్లోబల్ సిక్ చారిటీ, భారత దేశం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలను ముందు కు వచ్చి పంజాబ్‌కు సహాయం చేయమని కోరుతు న్నట్లు చెప్పారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎం. యాదగిరి



**యాచారం, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** మండల పరిధిలోని గున్ గల్ తెలంగాణ మోడల్ స్కూల్ లో పీజీటీ ఇంగ్లీష్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. యాదగిరి రంగారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా డీఈవో ఇతర ప్రముఖుల, జిల్లా అధికారుల సమక్షంలో తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ల చేతుల మీదుగా బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు ఆయన ప్రతిభ, నిబద్ధత, విద్యార్థుల పట్ల అంకిత భావం, సమగ్ర విద్యా సేవలకు కేటాయించబడిన ప్రస్తుత గుర్తింపుగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా గున్గల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, ఇతర అధ్యాపకబృందం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించాలని ఆకాంక్షించారు.

# పందుల పెంపకం దారులకు నోటీసులు

- వారంలోగా గ్రామం నుంచి పందులను పూర్తిగా తరలించాలి
- పోలీస్ కేసులు పెట్టడానికి కూడా సిద్ధం
- పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్

**యాచారం, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** యాచారం మండలం నంది వనపర్తిలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభలో గ్రామం నుంచి పందుల ను పూర్తిగా నిర్మూలించాలని తీర్మానించారు. ఐదు రోజుల్లో గా గ్రామం నుంచి పూర్తిగా పనులను తరలించాలని పందుల పెంపకం దారులకు నోటీసులు జారీ చేశారు. ఇదివరకే పందులను గ్రామం నుంచి తరలించాలని పలుమార్లు నోటీసులు జారీ చేశామని అయినా కూడా వారిలో స్పందన రాలేదని అన్నారు. ఇకమీదట గ్రామంలో పందులు కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ కేసులు పెట్టడానికి కూడా వెనకాడ పోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ మల్లారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్ర శ్రీశైలం, ముచ్చర్ల యాదగిరి, కరోబార్ నూకం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజమార్గం

- మోమిన్ పేట ఎస్ఐ అరవింద్



**మోమిన్ పేట సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** జాతీయ న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 13న వికారాబాద్ కోర్టు ప్రాంగణంలో రాజీతో సమస్యలను పరిష్కరించుకోవాలని మోమిన్ పేట ఎస్సై అరవింద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్తి తగాదాలు మొదలగు అన్ని కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. అన్ని రకాల క్రిమినల్ మరియు సివిల్ కేసులను జాతీయ లోక్ అదాలత్ నందు, ఇరువర్గాల కక్షిదారులు, అంగీకార యోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చు అన్నా రు. మోమిన్ పేట పరిధిలోనీ ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీ మార్గాన్ని అనుసరిస్తూ సమస్యకుపరిష్కారము, పొందవచ్చున్నారు.

## యన్మగండ్ల వెంకటయ్య 30 మేకలు చోరీ

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



రెండు రోజులు క్రితం జిల్లేడు గ్రామానికి చెందిన గడ్డం శాంతయ్య అనే రైతు 40 మేకల చోరీ పోలీసులు దర్యాప్తు చేస్తుండగా మరో మేకల చోరీ జరగడం మండలంలో సంచలనం రేపుతుంది.యన్మగండ్ల వెంకటయ్య అనే రైతు 30 మేకలు మంగళవారం అర్ధరాత్రి చోరీ చేశారని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా పరిధి పెద్దఎలికిచర్ల గ్రామ నివాసి అయినటువంటి యన్మగండ్ల వెంకటయ్య అదే గ్రామానికి చెందిన జలీల్ అనే వ్యక్తి భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు మేకల షెడ్డు కూడా అక్కడే ఏర్పాటు చేశాడు. బుధవారం రాత్రి ఒక్కటి గంటల సమ యంలో కరెంట్ పోయింది ఆ సమయంలో వర్షం కూడా పడింది మేకలు చోరీ చేసిన వ్యక్తులే కరెంటు సిబ్బందితో కరెంటు తీయించి మేకలు చోరీ చేసినట్లు రైతు అనుమానం వ్యక్తం చేశాడు. రెండు రోజుల కిందట జిల్లేడు గ్రామంలో ఒక రైతు వద్ద 40 మేకలను చోరీ చేశారు ఆ రైతు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మరో మేకల చోరీ జరగడం సంచలనం రేపుతుంది. జిల్లేడు చౌదరిగుడా ఎస్సై తెలిపిన వివర ణ మేరకు యన్మగండ్ల వెంకటయ్య వి 30 మేకలు పొలం దగ్గర నుంచి చోరీ చేశారని తను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోదు దర్యాప్తు ముమ్మరం చేశామని పేర్కొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో

### చాకలి ఐలమ్మ పాత్ర కిలకం

**మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి**



**తాండూరు సెప్టెంబర్ 10(జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కిలకమని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పేర్కొన్నారు.బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, ఏఈ ఖాజా హుస్సేన్, టీఎంసీ రాజేంద్ర ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## వీర వనిత ఐలమ్మకు ఘన నివాళులు



**మల్కాజిగిరి,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట యో ధురాలు చాకలి ఐలమ్మ 40వర్ధంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ జ్యోతి నగర్ దోబి ఘాట్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మఅని కొనియాడారు.

# తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

- సిపిఐ రాష్ట్ర నాయకులు అందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాది రెడ్డి



**అబ్దుల్లాపూర్మెట్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** వెట్టి చాకిరీ విముక్తి కోసం,భూమి కోసం,బువ్వ కోసం,ఆత్మ గౌరవం కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి మరియు ముత్యాల యాది రెడ్డి లు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు రావి నారాయణ రెడ్డి ఫెజ్ 3 భూ పోరాట కేంద్రంలో సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అజ్మీర హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి లు హాజరు అయ్యి ఐలమ్మ చిత్రపటానికి పూల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆందోజ రవీంద్ర చారి మాట్లాడుతూ సాధారణ మహిళగా కూలీ పనులు చేసుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్న విసునూరు గ్రామ వాసి చిట్యాల ఐలమ్మ తన గ్రామంలో జరుగుతున్న దోపిడికి అరాచకాలకి అణిచివేతకి వెట్టిచాకిరి విముక్తి కొరకు తుపాకి బట్టి సాయుధ పోరాటం చేసిందని అన్నారు. నిజాం బంటు అయినా విసునూరు గ్రామంలో రామచంద్రారెడ్డి అనే దొర అరాచకాలని వ్యతిరేకించి సామాన్య రైతులని మహిళలందరినీ కలుపుకొని రైతులు పండించిన పంట రైతులకే దక్కాలని రామచంద్రారెడ్డి చేస్తున్న అరాచకాలకి,అత్యాచారాలకు వ్యతిరేకంగా , నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ భాగస్వామ్యం అయ్యిందని అన్నారు.వేలాది గ్రామాలు విముక్తి కావటంలో లక్షల ఎకరాల భూములు పంచిపెట్టడంలో చాకలి ఐలమ్మ పాత్ర సాయుధ పోరాటంలో మరువలేనిదని అన్నారు అదే పోరాట స్ఫూర్తితో నేడు దోపిడీ పీడనలకి అణిచివేతకి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలంతా పోరాటాలు చేసి భూమి లేని వాళ్ళకి భూమి ఇండ్లు లేని వాళ్లకు ఇండ్లు దక్కించుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ముత్యాల యాదిరెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారానే తెలంగాణ ప్రాంత ప్రజలకి స్వాతంత్రం లభించిందని ఆ పోరాటంలో భాగస్వామ్యమై నాయకత్వం వహించిన ప్రతి ఒక్కరి విగ్రహాలని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలనీ అలాగే రైతాంగ పోరాటాన్ని మరియు నాయకత్వం వహించిన వారి జీవిత చరిత్రలని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ,వేణు గోపాల చారీ,కాటి అరుణ పొట్టి నవనిత దాసరి ప్రసాద్,సైదులు ముదిరాజ్,డౌల రాములు,కారంపొడి నర్సింహా గణేష్, పేరాల గోపి,బిచ్చు నాయక్,వీరేష్,సుధకర్, పాండు,సైదమ్మ, నీలా,రాములు, రవళి,బాల్ రెడ్డి, కాసి,సకాలి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి**



**తాండూరు సెప్టెంబర్ 10(జనంసాక్షి):** అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పేర్కొన్నారు.బుధవారం మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పట్టణంలో ని పలు వార్డులలో మార్నింగ్ నిర్వహించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. బసవన్న కట్ట సమీపంలోనున్న పాత కూరగాయ మార్కెట్లో పర్యటించి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా కొత్త మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల అటెండెంట్ ను స్వయంగా పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ డి ఈ, ఏఈలను ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కావలసిన ప్రణాళికను సిద్ధం చేయాలని వారికి ఆదేశించారు. గ్రీన్ బడ్జెట్ కింద నర్సరీలు పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు చేయాలని ఆయన సూచించారు. మార్నింగ్ వాక్ లో అధికారులు అందరూ ఉండాలని కమిషనర్ ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. అనంతరం తాండూర్ పట్టణం సవరమ్మ ఆలయం వద్ద మురుగు కాలువ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ తో కలిసి చేశారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, డి ఈ ఈ మణిపాల్, ఏ ఈ కాజా హుస్సేన్, ఉదయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్ కుమార్,వెంకటయ్య, టౌన్ ప్లానింగ్ అధికారిని ప్రియా, అకౌంట్ విభాగం అధికారులు శివకుమార్, వాణి పాల్గొన్నారు.

## మాతా పితరుల సేవాసదన్‌లో

### బజారు దీక్షిత 12వ పుట్టినరోజు వేడుకలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి కుమార్తె, ఇటీవల అకాల మరణం చెందిన బజారు దీక్షిత 12వ పుట్టినరోజును వినోభా నగర్‌లోని మాతా పితరుల సేవా సదనంలో ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వృద్ధులకు అన్నదానం నిర్వహిం చారు. అనంతరం దీక్షిత చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మానికి ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణం నరసింహ, ఇబ్రహీంపట్నం డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, ఏడీసీ ఆంజనేయులు, గట్టు విజయేందర్, ఇ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బజారు భిక్షపతి మాట్లాడుతూ తన సేవా కార్యక్రమాల్లో తన కూతురు దీక్షితను చూసుకుంటు న్నానని భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమానికి హాజరైన పలువురు వక్తలు దీక్షిత అకాల మరణం బాధాకరమని, ఏ తండ్రీ తన బిడ్డను కోల్పోతే తట్టుకోలేడని ఇలాంటి పరిస్థితి ఇంకెవరికీ రావద్దని ఆకాంక్షించారు. దీక్షిత లేకుండా ఆమె పుట్టినరోజు జరుపుకోవడం బాధాకరమని, భిక్షపతిలా ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం దీక్షిత స్మృతిని సజీవంగా ఉంచుతూ సమాజ సేవకు ఒక ప్రేరణగా నిలిచింది.

## డిగ్రీ కళాశాలలో

### ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**హయత్ నగర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** హయత్‌నగర్ దాతృత్వ సేవకుడు, విద్యా సేవా రత్నుడు నక్క శ్రీనివాస్ యాదవ్, హయత్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాల చేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీనివాస్ యాదవ్ కళాశాల ఉపాధ్యాయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు విద్యను అందించడం లో ఉపాధ్యాయుల కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించిన

- కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** ఎల్. బి నగర్ లోని చింతలకుంటలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి లు పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో ఒక గౌరవనీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారని వారు పేర్కొన్నారు. రైతాంగం పై జరిగిన అన్యాయాలకు, జమీందారీ అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తి పోరాడిన ఒక సాధారణ మహిళ ఎలా ప్రజలకి ప్రేరణగా మారగలదో ఐలమ్మ జీవితమే నిదర్శనమని వారు తెలిపారు. ఆమె త్యాగాలు, మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని వారు పిలుపు నిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో వీరనారుల పాత్ర మరువలేనిదని, చాకలి



ఐలమ్మ వంటి మహనీ యుల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైం దని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరును మరింతగా ప్రజల్లో నిలిపేలా సాంస్కృతిక, మాలు చేపట్టాలని వారు తెలియజేశారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతన బాధ్యత లు చేపట్టిన మాజీ ఎంపీ బురా నర్సయ్య గౌడ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, కార్యకర్త లు, నాయకులు, పాల్గొన్నారు.

# భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తిరగబడ్డ వీరనారి ఐలమ్మ

- తెలంగాణ సాయుధ పోరాటానికి వేగుచుక్క
- సామిడి శేఖర్ రెడ్డి

**హయత్ నగర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హయత్ నగర్ మండల పార్టీ కార్యాలయం లో మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నే సుజాత ల ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి హాజరై, ఆమె చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో స్ఫూర్తి ప్రదాత, వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. నిజాం నవాబు, అతని తొత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటంలో ఆమె తన ఇంటినే కార్యాలయంగా మార్చుకుని, ఉద్యమానికి ఊపిరి పోశారని వారు పేర్కొన్నారు. ఆ రోజుల్లో దొరల గడీలలో వంతుల వారీగా వెట్టిచాకిరి చేసే దురాచారాన్ని ఐలమ్మ ధిక్కరించారని వారు తెలిపారు. పాలకుర్తి తాలూకా లోని విస్నూర్ దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి కి చెందిన భూమిని కౌలుకు తీసుకుని సాగు చేయడం ప్రారంభించిందని, ఒక సామాన్య మహిళ సొంతంగా భూమిని సాగు చేయడాన్ని సహించలేని ఆ దేశ్‌ముఖ్, ఐలమ్మ పండించిన పంటను గుండాలతో దౌర్జన్యంగా కబళించాలని చూశారని వారు అన్నారు. అప్పటికే ఆంధ్ర మహాసభ నాయకత్వంలో చైతన్య వంతురాలైన ఐలమ్మ, ఎర్రజెండా నీడలో సంఘం సభ్యులు, గ్రామస్థుల సహాయంతో తన పంటను దోచుకోవడానికి వచ్చిన గుండాలను ధైర్యంగా ఎదుర్కొని తరిమికొట్టిందని వారు గుర్తు చేశారు.



ఐలమ్మ సాధించిన ఈ చారిత్రక విజయమే తెలంగాణలో భూపోరాటానికి, ఆ తర్వాత మహోద్యమం గా మారిన సాయుధ పోరాటానికి నాంది పలికిందని వారు పేర్కొన్నారు. ఆమె స్ఫూర్తి తో వేలాది ఎకరాల భూమి, దున్నే రైతుల పరమైందని వారు అన్నారు. ఆమె చూపిన తెగువ, పోరాట పటిమ నేటి తరానికి, స్త్రీలకు ఎంతో ఆదర్శం. మహిళా సాధికారత కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ చాకలి ఐలమ్మ ఒక స్ఫూర్తిదాయకమైన శక్తి అని, ఆమె చూపిన తెగువ పోరాటం నేటి స్త్రీలు ఆదర్శంగా తీసుకొని మహిళా సాధికారత కోసం పోరాటం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి ఓ సి రాష్ట్ర సమితి సభ్యులు మందుల కృష్ణ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మండల కార్యదర్శి సరిత, వివిధ శాఖ కార్యదర్శులు సౌజన్య, అరుణ, పారిజాత, యమునా, శివజ్యోతి, అనిత, సౌజన్య, జ్యోతి, రజిత, డి హెచ్ పి ఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సురేందర్, డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, రాధా, పద్మ, జయమ్మ, రాములు, చంటి, బాలరాజు, ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే కుట్రను సహించేది లేదు

- ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్
- గోర్ సేన అధ్యక్షుడు రమేష్ నాయక్

**బొంరాస్ పేట,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని గుండు తెగకు చెందిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు, అదిలాబాదు మాజీ ఎంపీ సోయం బాపూరావు సుప్రీం కోర్టులో కేసు వేసిన విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సూర్య నాయక్, గోర్ సేన అధ్యక్షుడు రమేష్ నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని భూలక్ష్మమ్మ చౌరస్తా నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు బంజారా గిరిజనులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి డిప్యూటీ తహసిల్దార్ చాంద్ పాషాకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్య నాయక్,దేశ్య నాయక్,బాలకృష్ణ,కిషన్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# జలమండలి సమస్యలపై కార్పొరేటర్ సమీక్ష



**నాచారం (జనంసాక్షి) :** నాచారం డివిజన్లో ఇప్పటికే సుమారు రెండు కోట్ల రూపాయల డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నిధులు మంజూరు చేయించడం జరిగింది. మంజూరైన పనులను ఇదివరకే ప్రారంభించడం జరిగింది. తొందరలోనే పనులు పూర్తి అయ్యేలా చూడాలని జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ కు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సూచించారు. అలాగే కొత్తగా ఎనిమిది ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి అలాగే శ్రీ రాఘవేంద్ర నగర్ లోని వీధి నెంబర్ 3, 5, 7లలో కొత్త మంచినీటి పైప్లైన్ కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు సాయి జన్ శేఖర్, భూపాల్ రెడ్డి, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి:డిపిఓ జయసుధ

- పోలేపల్లి,ఈర్లపల్లి,హకింపేట్ గ్రామాల్లో పర్యటన



**బొంరాస్ పేట సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** దుద్యాల మండలం పోలేపల్లి, ఈర్లపల్లి గ్రామాల్లో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి జయసుధ పర్యటించారు.పోలేపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆమె విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు.అనంతరం ఈర్లపల్లి గ్రామంలో పర్యటించిన ఆమె పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి,పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అచ్చంపేట పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఆమె వెంట మండల ఇన్చార్జి పంచాయతీ అధికారి సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి : ఎంఈవో విజయ రామారావు

- 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఎంపికైన 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులను బుధవారం దుద్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ విజయ రామారావు ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా అభయ్ కుమార్,మంజుల,రత్నమాల, సత్యమ్మ,హనుమంతు,శ్రీవాణి,అంజయ్య,పారిజాత,మల్లికార్జున్,రాము,తేజస్విని,స్వామి,ఉమా మహేష్,దిలీప్ కుమార్ ఎంపికయ్యారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశసమావేశంలో ఏంఈవో మాట్లాడుతూ టీచర్లు అంకిత భావంతో పని చేయాలన్నారు.సన్మాన కార్యక్రమంలో ఎంఈఓ విజయరామారావు, జిహెచ్ఎం శంకర్,తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, ఎస్టియు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్,పిఆర్టియు మండల అధ్యక్షు డు వెంకటయ్య,యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మల్లప్ప,తపస్ మండల అధ్యక్షుడు శంకరప్ప,తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- తహసిల్దార్ దీపక్ జాన్సన్

**కొడంగల్ సెప్టెంబర్ 10(జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కొడంగల్ తాహసిల్దార్ దీపక్ జాన్సన్అన్నారు.బుధవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో జిల్లాపరిషత్ఉన్నత బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల వంటగదిని , బియ్యం బస్తాలను పరిశీలించారు.కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ అనిత, ఆర్ఐ రాఘవేందర్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు ఏకైక గురువు ఉపాధ్యాయులే

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్10(జనంసాక్షి):** విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి, తీర్చిదిద్దే ఏకైక గురువు ఉపాధ్యాయులేనని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్. సుజాత, నాగమణి, కె. జ్యోతి, బి. నాగమణి, ఎ.యాది లాల్, సి.శ్రీనివాస్ రెడ్డి,ఎ. అలివేలు మంగ సి. విద్యావతి, సుజాత, సురేష్, మునీర్ అబ్దుల్ కలీం, రాధిక నవేందర్ లకు ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

**మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో...**

మణికొండ ఈడబ్ల్యూఎస్ మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ముఖ్య



అతిథిగా మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ కౌన్సిలర్ మీనా ముత్యాలు , నాయకులు బషీర్ , పెంటా రెడ్డి , చారి హాజరయ్యారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ ను వెంటనే రద్దు చేయాలి

**– రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్**

**తలకొండపల్లి సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** రీజనల్ రింగ్ రోడ్ భూ బాధితులు తమకు న్యాయం చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేసి,తహసిల్దార్ కే.రమేష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య మాట్లాడుతూ..వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న,చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని,కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాసే విధంగా అలైన్మెంట్ ప్రతిపాదించారని పేర్కొన్నారు. ఇందులో ఎమ్మెల్యే పాత్ర లేకుంటే తక్షణమే భూ బాధిత రైతులను కలిసి వారికి భూ భరోసా ఇచ్చి వారి పక్షాన నిలబడి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని



పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య,ప్రజాసంఘాల నాయకులు గుమ్మడి కురుమయ్య, పిప్పళ్ల శివశంకర్,జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గడిగ వెంకటస్వామి,మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీను,భూ బాధితులు దొడ్డి పరమేష్, నరసింహారెడ్డి,నీలం యాదయ్య,బండారు రమేష్, వనపర్తి వెంకటేష్, కృష్ణ, స్వామి ,ధర్మారెడ్డి,రమావత్ రాములు, తిరుపతయ్య, శ్రీశైలం,రాజుకుమార్ గౌడ్,కృష్ణ ,జంగయ్య, సత్తయ్య, చందు, నారయ్య, జంగయ్య,రమేష్ బాబు ,అంజ్య, రామచంద్రయ్య,సత్యనారాయణ,పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ తెగువ మహిళా లోకానికి ఆదర్శం

**– సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపియం ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపియం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ తెగువ మహిళా లోకానికి ఆదర్శం అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని, ఆ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు వీరమరణం పొంది మూడు వేల గ్రామాలకు విముక్తి కలిగించారని, పది లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచిన చరిత్ర ఆ పోరాటాన్నిదని తెలిపారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసిన వీరవనిత అని చాకలి ఐలమ్మ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చేవెళ్ల పట్టణ ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరేష్, సిఐటియు యూనియన్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి నవాజ్, కోశాధికారి శ్రీశైలం, వెంకట్ రాములు, మహేందర్, రమేష్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్, చేవెళ్ల మండల నాయకులు చందు, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వీరవనిత చాకలి ఐలమ్మ

## స్ఫూర్తిదాయకం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాట స్ఫూర్తిని చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శివాజీ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , వేణు రజక , ఎడ్లపాడు సూర్యం గుమ్మడి కుమార్ , ఉప్పల్ శ్రీను , కొంపల్లి జగదీష్ , సునీల్ పాల్గొన్నారు. నార్సింగి మున్సిపాలిటీ కొకపేట్ విలేజ్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్బంగా ఆమె విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం కార్పొరేషన్ చైర్మన్ ముదిరాజ్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం టీపీసీసీ సభ్యులు ముంగి జైపాల్ రెడ్డి, చైర్మన్ జి. విజయ్ బాబు, మాజీ కౌన్సిలర్స్ జి.శివారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** బాలికను ప్రేమ పేరుతో వేధించిన కేసులో ఓ వ్యక్తికి జైలు శిక్ష ఖరారైంది. ఈ మేరకు జగద్గిరిగుట్ట సీఐ నరసింహ తెలిపిన ప్రకారం ఎల్లమ్మబండ మహంకాళి నగర్ కు చెందిన కుమార్(30) కార్మికుడు. ఇదే ప్రాంతానికి చెందిన ఓ బాలికను మూడేళ్ల క్రితం ప్రేమ పేరు తో నిత్యం వేధించేవాడు. బాధితురాలు కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మూడు సంవత్సరాల జగదిరిగుట్ట పోలీస్ స్టేషన్లో కురుమూర్తిపై కేసు పెట్టారు. కూ కట్పల్లి ఫాస్ట్ ట్రాక్కోర్టు విచారణ చేపతాగా.. తాజాగా నిందితుడు కుమార్ శిక్ష ఖరారు చేసింది. మూడేళ్ల జైలు తోపాటు రూ 10 వేలు జరిమానా వేసినట్టు సీఐ నరసింహ తెలిపారు. కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ కాశీనాథ్ ను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఫైనల్ ఓటర్ జాబితా విడుదల చేసిన

## ఎంపీడీవో ఉషశ్రీ



**కొడంగల్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** పైనలు తుది ఓటర్ జాబితాను పూర్తిగా పారదర్శకంగా అభ్యంతరాలు స్వీకరణకు ఇచ్చిన గడువులో వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించి తుది జాబితాను నోటీసు బోర్డుపై ప్రచారించడమైనది ఎంపీడీవో ఉషశ్రీ ,ఎంపీఓ జైపాల్ రెడ్డి, తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎలక్షన్లకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# పంట వివరాలు నమోదు చేస్తున్న ఏఈఓ పావని



**కొడంగల్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలని అంగడి రాయిచూరు ఏఈఓ పావని తెలిపారు. అంగడి రాయిచూరు పొలాలలో బుధవారం పత్తి పంటను పరిశీలించారు. పంట నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటల కొనుగోలు రైతు భరోసా వంటి పథకాల లబ్ధి ఉంటుందన్నారు. పంట నమోదు చేసుకొని రైతులు నవంబర్ 1వ తేదీ వరకు సర్వే నెంబరు వారిగా నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు.

# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ



**మొయినాబాద్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని మొయినాబాద్ రజక అభివృద్ధి సంస్థ మండల అధ్యక్షులు చాకలి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుదవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురసకరించుకొని మొయినాబాద్ మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సా యుధ పోరాటంలో పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నా రు. నిజం రజాకారులను ఎదిరించి నిరంకుశ పాలనతో పోరాటం చేసిన చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక అభివృద్ధి సంస్థ చేవెళ్ల నియోజకవర్గం యువసేన అధ్యక్షులు అరవింద్ రజక, చాకలి మల్లేష్, మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు చాకలి శ్రీనివాస్, లవని మల్లేష్, కార్య దర్శి విక్రం, మండల పిఏసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, చాకలి బిక్షపతి, చాకలి శ్రీనివాస్, గుర్రాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ ఎంపిక



**షాబాద్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** నేటి బాలలే రేపటి పౌరులుగా, నవ భారత నిర్మాతలుగా తయారు చేయుటకు, మంచి విద్యాబుద్ధులు నేర్పి, గుణాత్మకమైన విద్యను అందించిన మండల పరిధిలోని ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడ్డారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక కాబడిన మండల విద్యాధికారి లక్ష్మణ్ రాథోడ్, షాబాద్ జెడ్ పి హెచ్ స్ సత్యనారాయణ, సర్దార్ నగర్ జడ్.పి.హెచ్.ఎస్ రోహిణ మొహిన్, మన్మరి జెడ్ పి హెచ్ స్ దశరథ రెడ్డి, పోతుగల్ జడ్.పి.హెచ్.ఎస్ రమేష్ కుమార్, నాగర కుంట యుపిఎస్ శైలజ కు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ప్రభుత్వ బడులను బలోపేతం చేయుటకు కృషి చేస్తూ, బడుగు బలహీన వర్గాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారి ఎదుగుదలకు తోడ్పడుతూ, విద్యార్థుల తల్లిదండ్రుల మన్నలను పొందుతూ మరిన్ని ఉన్నతమైన శిఖరాలు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఉపాధ్యాయులు నర్సింలు, బాల్ రాజ్, కృష్ణ, డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**– మాజి సర్పంచ్ మధుసూధన్ గుప్తా**



**చేవెళ్ల, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూధన్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్న బాలాజీ దామరగిద్ద పాఠశాల కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఆదర్శ పాఠశాలగా తయారు చేయాలని, నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు పాఠశాలకు ఉంటాయని తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉండాలి

**కొడంగల్ ఏపీఎం గోపాల్**

**కొడంగల్ ,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** గ్రామంలో అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉండాలని కొడంగల్ ఏఎం గోపాల్ తెలిపారు.బుధవారం కోడంగల్ మండలం చిట్లపల్లి గ్రామంలో స్త్రీనిధి లోన్ మంజూరు గురించి మరియు ఆగాఖాన్ పాండేషన్ నిరుపేదలకు పండ్ల చెట్లు పంపిణీ, ఇంటి ఆవరణలో చెట్లు నాటడం కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో ఏపిఎం గోపాల్, సీసీ వెంకటయ్య ,ఆగాఖాన్ పాండేషన్ కో ఆర్డినేటర్ భూపతి, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ లక్మినారాయణ,వివోఏ మంజుల,గ్రామ మహిళా సంఘం సభ్యురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

- వైభవంగా ఆలయ వార్షికోత్సవం
- అమ్మవారిని దర్శించుకున్న పట్టణ ప్రముఖులు,భక్తులు
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్



**తాండూరు సెప్టెంబర్ 10(జనంసాక్షి):** పట్టణంలో నిఆదర్శనగర్ పాతకుంటలో కోలువుదీరిన కట్ట మైసమ్మ ఆలయంలో రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అమ్మవారి ఆలయంలో మహిళల చేత పంచ మృతం అభిషేక కార్యక్రమం, గణపతి పూజ పుణ్య వచనము, గోపూజా కార్యక్రమం, శ్రీ సూక్త విదనేన దుర్గ హెూమము, మహిళలు సార్కిన్ శివ కుమార్ దంపతులు చేత హెూమము కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రెండవ వార్షికోత్సవ వేడుకలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, బజరంగ్ రజినీకాంత్, పట్టణ యూత్ అధ్యక్షులు బంటు వేణు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వినాయక గ్రూప్ అధినేత వర్త్య విట్టల్ నాయక్ మాట్లాడుతూ మైసమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. గత వారం రోజుల క్రితమే వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. రాబోయే దుర్గామాత వేడుకలు వైభవంగా నిర్వహించాలని తెలిపారు. తాండూర్ నియోజవర్గంలోని భక్తులు తుల్జాపూర్ అమ్మవారి దర్శనం కోసం అనేకమంది భక్తులు వెళుతుంటారు. కాబట్టి మనం ఇక్కడి అమ్మవారి ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు. రెండో వార్షికోత్సవ సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరేష్,ఉపాధ్యక్షులు నవీన్,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కమిటీ సభ్యులు పట్నం రమేష్, జుంటుపల్లి సుధాకర్, రాజేష్, టి రాములు, సుధాకర్ మెకానిక్, పాపయ్య,బి కృష్ణ,కే నర్సింలు,అంజిలయ్య, అల్లంపల్లి ప్రకాష్, ఆలయ అర్చకులు చంద్రకాంత్ స్వామి.మహిళ కమిటీ సభ్యులు, లావణ్య టీచర్,భ్రమరాంబ టీచర్,శాంతి టీచర్, దివ్య, భక్తులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలి

- ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్
- ఆమనగల్ లో జిల్లా మహా సభల కరపత్రం ఆవిష్కరణ



**తలకొండపల్లి సెప్టెంబర్10(జనంసాక్షి):** టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహా సభలను జయప్రదం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు.బుధవారం ఆమనగల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా మహా సభల కర పత్రాలను ఆవిష్కరించారు.ఈసందర్భంగా బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ మాట్లాడుతూ..జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడబ్ల్యూజే ఫెడరేషన్ ముందుకు సాగుతుందని అన్నారు.ఈనెల 26వ తేదీన కందుకూరు మండల కేంద్రములోని శుభం గార్డెన్ లో శుక్రవారం ఉదయం ప్రారంభమైయ్యే సమావేశంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు మస్న ఆనంద్,జిల్లా నాయకులు కోట్ల వెంకటేష్,బ్లాక్ గౌరవ అధ్యక్షులు రాచాలపల్లి నర్సింహ, సమన్వయ కమిటీ అధ్యక్షులు యూనుస్,నాయకులు చప్పిడి తిరుపతి,తూర్పు శ్రీను, ఇమ్రాన్,రాజు,గిరి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట్ లోని రెండు ప్రధాన చౌరస్తాలో సిగ్నల్ లైట్లు ఏర్పాట్లు చెయ్యాలి

- బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ జిమ్ శివ



**శామీర్ పేట్ ( జనంసాక్షి):** శామీర్ పేట్ రాజీవ్ రహదారి నల్సర్ వెళ్ళె చౌరస్తా, అరేంజ్ బౌల్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలు అరికట్ట డానికి హైవే కావడం వల్ల వాహనాలు అతివేగంగా రావడం వలన వృద్ధులు, పిల్లలు సామాన్య ప్రజలు రోడ్డు దాటడానికి చాలా ఇబ్బందులకు గురౌతున్నా రని అన్నారు.ఎంతో మంది ప్రాణాలు పోయాయని దయచేసి వాహనాల వేగాన్ని తగ్గించే విదంగా చౌరస్తాల వద్ద సిగ్నల్ పాయింట్ వద్ద చిన్నపాటి రేడియంతో కూడిన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాట్లు చేయడం ద్వారా వాహనాలు వేగాన్ని తగ్గించ వచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాంత్, విష్ణు, పాల్గొన్నారు.

## లోక్ ఆధాలత్ ను సద్వి నియోగం చేసుకోవాలి

**– శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్**

**శామీర్ పేట్ (జనంసాక్షి):** ప్రజలు ఈనెల 13 వరకు జరిగే లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ సూచించారు. లోక్ అదాలత్ న్యాయ వ్యవస్థలో ఒక వెలుగులాంటిదని అన్నారు. ప్రజ లకు దీనిపై అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. తెలియక, ఆవేశంలో జరిగిన తప్పులకు ఇది సులభమైన, న్యాయమైన పరిష్కారమని తెలిపారు. తక్కువ ఖర్చుతో కేసులను త్వరగా పరిష్కరించుకునే వేదిక అని పేర్కొన్నారు.

## పంటపోలాలో పరవళ్లు నీట మునిగిన పంటపోలాలు, పూలతోటలు

**మొయినాబాద్ సెప్టెంబర్10(జనంసాక్షి):** మండలంలో వెంకటాపూర్ శ్రీరామ్ నగర్ జోరు వానలు కురియడంతో ఈసీ వాగు ఉప్పొంగి పంటపోలాలపై పరవళ్లు తొక్కింది. గురువారం ఉదయం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామ సమీపంలో గల ఈసీ వాగు నీటితో కళకళలాడుతూ పరవళ్లు తొక్కింది. దీంతో చుట్టు పక్కల గ్రామాలు, ప్రాంతాల నుంచి ప్రజలు విచ్చేసి ఆనందంగా తిలకించారు. ఈసీ వాగు పరవళు తొక్కి పంటపోలాలలో ప్రవహిస్తుండడంతో వరి మళ్లు, కూరగాయల వంటలు, పూలతోటలు నీట మునిగాయి. ఈసీ వాగు పక్కనే ఉన్న అమ్డాపూర్ గ్రామాన్ని తాకుతూ ఉదృతంగా ప్రవహించింది. రక్తమైసమ్మ సమీపంలో ఉన్న ఓ ఫంక్షన్హాల్లో భారగా వర్షం నీరు చేరింది. ఉప్పొంగి ప్రవహిస్తున్న వరద నీటితో అమ్డాపూర్, బాకారం లింక్ రోడ్డు పూర్తిగా నీటిలో మునిగిపోయింది. రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గత 2-3 సంవత్సరాల తరువాత ఈరోజు వచ్చిన ఈసీవాగు వరవళ్లు అధికంగా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈసీ వాగు చుట్టు పక్కల ఎటు చూసిన వరద నీరు ప్రవహిస్తు నీటితో జోరుగా ప్రవహించింది. ఈ నీరంతా హిమాయత్ సాగర్ చెరువులోకి తరలివెళ్లింది.



# ప్రభుత్వ ఖజానాకు భారీ టోకరా

2022 సంవత్సరంలో తాండూరు మండలం చెన్నారం గ్రామంలో కృష్ణ సాయి రైస్ మిల్ ఇండస్ట్రియల్ పేరుతో ఒక రైస్ మిల్ కొనుగోలు చేశాడు. నెలకు 10 లక్షల అద్దెకు చొప్పున తాండూర్ కు చెందిన అవిటి సంతోష్ కుమార్ లీజుకు ఇచ్చినట్లు తెలియజేశారు. కృష్ణ సాయి రైస్ మిల్ లీజుకు నడుపుతున్న సంతోష్ కుమార్ కు ప్రభుత్వం వడ్లను సరఫరా చేసింది. వడ్లను ఆడిచ్చి బియ్యాన్ని ప్రభుత్వా గోడౌన్లకు అందజేయవలసి ఉంది. కానీ2022-2023 సంవత్సరానికి గాను142 క్వింటాళ్ల వడ్లు2023-24 సంవత్సరానికి గాను17265 క్వింటల్లు మొత్తంగా17408 వడ్ల క్వింటాళ్ల బియ్యాన్ని పక్క దారి మళ్లించినట్లు తెలియజేశారు. ఇంతవరకు ప్రభుత్వా గోడౌన్లకు బియ్యము చేరనందున రైస్ మిల్ యజమాని రవి గౌడ్ కు6.38 కోట్ల 51 పెనాల్టీ విధిస్తూ అధికారులు నోటీస్ జారీ చేశారు. రైస్ మిల్ లీజుకు తీసుకున్న యజమాని సంతోష్ కుమార్ ఆయన వ్యాపార భాగస్వామి అయినా చల్ల వెంకటేశం సంతోష్ కుమార్ భార్య శ్వేత రైస్ మిల్లు ఆడించిన బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వకుండా మోసం చేశారని రవి గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదు మేరకు యాలాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. రైస్ మిల్క్ సరఫరా అయిన వడ్ల డాక్యుమెంట్స్ ను సివిల్ సప్లై అధికారుల నుంచి పోలీసులు సేకరించారు. అలాగే రైస్ మిల్ లో వడ్లు దిగిన లారీల రిసీవ్ రసీదులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సంతోష్ కుమార్ బ్యాంకు ఖాతాలను పరిశీలించారు. ప్రభుత్వానికి మోసం చేసిన విషయమై రైస్ మిల్ యజమాని రవి గౌడ్ లీజు తీసుకున్న సంతోష్ కుమార్ను వెంకటేశమును నిలదీయగా తాము చేసిన తప్పును వారు అంగీకరించారని పోలీసులకు తెలియజేశాడు. అధికారులకు పెనాల్టీ చెల్లించడానికి తనకు5.10 కోట్ల రూపాయలు విలువచేసే మూడు చెక్కులను అందజేసినట్లు తెలియజేశాడు. ఒక చెక్కు సంతోష్ కుమార్ మరో చెక్ వెంకటేష్ మూడో చెక్ సంతోష్ కుమార్ భార్య శ్వేత పై ఇచ్చినట్లు వివరించారు. హెచ్ డి ఎఫ్ సి తాండూర్ బ్యాంకులో చెక్కులను డిపాజిట్ చేయగా వారి ఖాతాలో డబ్బులు జమ లేనందున చెక్కులు బౌన్స్ అయినట్లు తెలియజేశారు. సంతోష్ కుమార్ భార్య శ్వేత పేరున బ్యాంకు ఖాతా లేకున్నా ఒక చెక్కపై ఫోర్జరీ సంతకం చేసి తమకు ఇచ్చినట్లు వివరించారు. 2022-23. 2023-24 సంవత్సరానికి గాను ప్రభుత్వం సరఫరా చేసిన వడ్లను మిల్లులో ఆడించి బియ్యాన్ని ప్రభుత్వ గోడౌన్లకు సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్లో అమ్మి సొమ్ము చేసుకున్నట్లు విచారణలో తేలిందని తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి తెలియజేశారు. రైస్ మిల్ యజమానికి ఫోర్జరీ సంతకాలతో చెక్కులు ఇచ్చి నమ్మబలికిన కారణంగా ప్రభుత్వ వడ్లను ఆడించి బియ్యాన్ని గోడౌన్లకు సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్లో అమ్మి సొమ్ము చేసుకున్న కారణంగా నిందితులు సంతోష్ కుమార్ వెంకటేష్ లను యాలాల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలియజేశారు. నిందితుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ లేని కారణంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలించి సొమ్ము చేసుకున్న డబ్బులు ఎక్కడ దాచారాన్ని విషయమై దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు. అలాగే నిజా నిజాలు నిగ్గు తేల్చడానికి పోలీస్ కస్టడికి ఇవ్వాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని ఆయన తెలియజేశారు. కాగా ఈ కుంభకోణం జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఇంకా ఇతర బిల్లులకు వడ్ల సరఫరా జరిగిన కారణంగా వడ్లు ఆడించిన తర్వాత బియ్యాన్ని ప్రభుత్వ గోడౌన్లకు సరఫరా జరిగిందా లేదా అనే విషయమై అధికారులు లోతుగా విచారణ జరపవలసిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మిలాద్-ఉన్-నబీని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### రాజేంద్రనగర్ డిసిపి సి. శ్రీనివాస్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్10(జనం సాక్షి) :** ఈ నెల 3వ తేదీన ప్రారంభమై 12 రోజుల వరకు జరుపుకునే మిలాద్-ఉన్-నబీ జల్సా (ర్యాలీ)ను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో సులేమాన్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవాజుద్దీన్ అహ్మద్, ముస్లిం మత పెద్దలతో కలిసి మిలాద్ -ఉన్-నబీ జల్సా పై శాంతియుతంగా జరుపుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 11,12,13వ తేదీలలో మూడు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేత

### మిషన్ భగీరథ డీఈఈ శశాంక్ మిశ్రా



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** కొడంగల్ మిషన్ భగీరథ ప్లాంట్ కింద ఉన్న కొడంగల్, దౌల్తాబాద్, దుద్యాల, బొంరాస్ పేట మండలాల పరిధిలోని గ్రామాలకు ఈనెల 11,12,13వ తేదీల్లో మూడు రోజులపాటు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని శంశాక్ మిశ్రా తెలిపారు. గౌరిదేవిపల్లి గ్రామంలో మెయింటెనెన్స్ పనుల్లో భాగంగా నిలిచిపోయే అంతరాయానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవలన్నారు.

# విద్యార్థుల ప్రగతి, దేశ అభివృద్ధిలో గురువు పాత్ర మరువలేనిది






### రంగారెడ్డి జిల్లాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10: విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి, ఆంధ్రా, బెనారస్ విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్గా పనిచేసి, రాష్ట్రపతి పదవిని అలంకరించారని, వారి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 207 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ఇవ్వడం అభినందనీయమని, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని, సమాజంలో మార్పుకు ఉపాధ్యాయులే ముఖ్యమని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత గురువుల స్థానమేనని, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంటుందని, ఇంజనీర్, సైంటిస్ట్, డాక్టర్లను తయారుచేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదగడం గురువుల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని, ప్రభుత్వం మాడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించిందని తెలిపారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆదర్శవంతమైన సమాజాన్ని అందించేది ఉపాధ్యాయులేనని, విద్యార్థులకు గౌరవ ప్రవర్తనను నేర్పించి, సమాజంలోని చెడు రుగ్మతలను పారద్రోలేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని, విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారి బోధనలు ఉన్నత స్థానాలకు ఎదగడానికి ఉపయోగపడతాయని అన్నారు. శాసన మండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి, దయానంద్ గుప్తా మాట్లాడుతూ, అందరం ఒకప్పుడు విద్యార్థులమేనని, గురువుల వల్లే జ్ఞానం, విలువలు పొందామని, నాణ్యమైన విద్యతోనే మెరుగైన సమాజం సాధ్యమని, విద్యావేత్తలను తయారుచేసేది గురువులేనని అన్నారు. అనంతరం 207 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంత్ రావు, తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశిరావు, పూజరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




## అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

దుండిగల్, సెప్టెంబర్ 10: అకారణంగా తనపై నిందారోపణలు మోపడంతో పాటు అర్ధరాత్రి ఇంటిపై దాడి చేసి, చంపుతామని బెదిరించడంతో మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి సీలింగ్ఫ్యాన్కు ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. ఈ సంఘటన సూరారం పోలీస్స్టేషన్ పరిధి, కైసర్నగర్లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మగ్దుంనగర్కు చెందిన బియ్యంపల్లి జ్యోతి, రాజు(55) దంపతులకు గాజులరామారం డివిజన్ పరిధి, కైసర్నగర్లోని డబుల్బెడ్ రూం ఇండ్లల్లోని 6వ బ్లాక్, 302 ఫ్లాట్ను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించింది దీంతో కైసర్నగర్లోని డబుల్బెడ్రూం (డిగ్నిటీ హౌజెస్) ప్రారంభమైన నాటి నుండి దంపతులు అక్కడే నివాసముంటున్నారు. రాజు బాలానగర్లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా జ్యోతి గృహిణి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్న రాజు మెట్లు ఎక్కుతుండగా నౌసీన్ అనే మహిళ తన చేయి పట్టుకున్నాడంటూ అల్లరి పెట్టింది. సంక్షేమ సంఘం ప్రతినిధులు కలుగజేసుకుని మాట్లాడి ఎవరి ఫ్లాట్కు వాళ్లు వెళ్లండని పెద్దలు సూచించి అక్కడి నుండి వెళ్లిపోయారు. నౌషీన్ తెల్లవారు జామున కొంతమంది వ్యక్తులతో వచ్చి రాజు ఇంటి తలుపులు పగులగొట్టారు. తానేతప్పు చేయలేదని ప్రాధేయపడినా వినకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీంతో కాలనీలో తన పరువు పోవడంతోపాటు చేయని తప్పుకు నిందారోపణలు మోపారని తీవ్ర మనస్థాపానికి గురైన రాజు గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకునన్నాడు. భార్య జ్యోతి ఫిర్యాదుతో పోలీసులు నౌషీన్, ఆమె కుటు ంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.